
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 347 | సోమవారం 3 నవంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-




# మహిళ క్రికెట్ జట్టు సరికొత్త చరిత్ర సృష్టించింది

ఏసీఏ అధ్యక్షుడు, ఏంపీ కేశినేని శివనాథ్ కార్యదర్శి సానా సతీష్ బాబుఅభినందనలు

భవిష్యత్తు క్రీడాకారులకు టీమిండియా విజయం స్ఫూర్తి

ఆంధ్రాలో మహిళా క్రికెట్ ను మరింత అభివృద్ధి చేస్తాం

నారా లోకేష్ ప్రభుత్వ సహకారంతో అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి

రాజ్యసభ సభ్యులు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సానా సతీష్ బాబు







**అంకుశం ప్రతినిధివిజయవాడ : నవంబర్ 3**

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్ర లోని అన్ని ప్రాంతాల్లో మహిళా క్రికెట్ ను రాబోవు రోజుల్లో మరింతగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ సహకారంతో క్రికెట్ రూపురేఖలు మారుస్తామని రాజ్యసభ సభ్యులు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సానా సతీష్ బాబు అన్నారు భారత మహిళా క్రికెట్ ఫైనల్ పోటీకి రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ముంబైలో ప్రత్యేకంగా హాజరై మహిళా క్రికెటర్లకు ఎంతగానో ప్రోత్సహించాలని రాష్ట్రంలో కూడా మహిళా క్రికెట్ మరింత అభివృద్ధి చేయాలని సూచించారని సానా సతీష్ బాబు తెలిపారు నారా లోకేష్ కుటుంబ సమేతంగా మహిళా క్రికెట్ ఫైనల్ పోటీ తిలకించడం ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కు గర్వకారణమని అన్నారుఐసిసి వుమెన్స్ క్రికెట్ వరల్డ్ కప్ 2025 ఫైనల్ మ్యాచ్ లో ప్రపంచ ఛాంపియన్ గా నిలిచిన భారత మహిళ క్రికెట్ జట్టుకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్ కార్యదర్శి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబుహృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఏసీఏ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ తరుపున భారత మహిళ క్రికెట్ జట్టుకు శుభాకాంక్షలు తెలుపుతూ ఒక ప్రకటన విడుదల చేశారు. టీమిండియా మహిళ క్రికెట్ జట్టు విశ్వవిజేతగా గెలిచి ఇండియన్ క్రికెట్ హిస్టరీలో సరికొత్త చరిత్ర సృష్టించింది. ఫైనల్ మ్యాచ్ లో సమిష్టి - మిగతా2లో





# అభివృద్ధి వికేంద్రీకరణే తమ ప్రభుత్వం లక్ష్యం

**అమరావతి**

యువతకు ఉపాధి కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. ఈ 16 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. సోమవారం ఉండవల్లిలో మంత్రి నారా లోకేశ్ విలేకర్లతో మాట్లాడుతూ.. ఆర్సెల్లార్ మిట్టల్ రూ. 1.5 లక్షల కోట్ల పెట్టుబడులు పెడుతుందని వివరించారు. అన్ని రంగాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దూసుకుపోతుందని స్పష్టం చేశారు. అభివృద్ధి వికేంద్రీకరణే తమ ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో విజన్ ఉన్న నాయకత్వం ఉందని చెప్పారు. - మిగతా3లో




- 16 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్ స్థానంలో ఉంది
- ఆర్సెల్లార్ మిట్టల్ రూ. 1.5 లక్షల కోట్ల పెట్టుబడులు పెడుతుంది

# హిందూజా గ్రూప్‌తో ఒప్పందం కుదిరింది

- లండన్ నుంచి సీఎం చంద్రబాబు ప్రకటన
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో హిందూజా గ్రూప్ కీలక ఒప్పందం
- రాష్ట్రంలో రూ.20,000 కోట్ల పెట్టుబడులు పెట్టనున్న సంస్థ
- లండన్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఎంవోయూ
- విశాఖలో 1,600 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ విస్తరణ
- రాయలసీమలో సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులు
- కృష్ణా జిల్లా మల్లవల్లిలో ఈవీ బస్సుల తయారీ యూనిట్



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, ఇంధన రంగాల అభివృద్ధికి ఊతమిచ్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. ప్రముఖ పారిశ్రామిక సంస్థ హిందూజా గ్రూప్‌తో రూ.20,000 కోట్ల విలువైన పెట్టుబడులకు సంబంధించిన అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు లండన్ నుంచి ప్రకటించారు. ఈ ఒప్పందంతో రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతితో పాటు స్వచ్ఛ ఇంధన వనరుల అభివృద్ధి వేగవంతం కానుంది. ఈ ఒప్పంద కార్యక్రమంలో హిందూజా గ్రూప్ ఛైర్మన్ అశోక్ పి. హిందూజా, హిందూజా ఇన్వెస్ట్‌మెంట్స్ సీఈవో వివేక్ నందాతో చర్చలు జరపడం ఆనందంగా ఉందని చంద్రబాబు తెలిపారు. - మిగతా3లో

# త్వరలో ఆదరణ-3 పథకం అమలు

- ఆదరణ-3 పథకం అమలుపై మంత్రి సవిత కీలక ప్రకటన
- రాష్ట్రంలో కులవృత్తిదారులకు అవసరమయ్యే అత్యాధునిక పరికరాలను ఎంపిక చేసుకునేందుకు ఈ పథకం ఉపయోగపడనుంది.



# సూపర్ సెంచరీ చేసిన తేజ

- ఆంధ్ర తొలి ఇన్నింగ్స్ 184/3
- క్రీజులో ఉన్న తేజ (100), అభినవ్ (44)
- ఇంకా 153 పరుగుల వెనుకంజలో ఆంధ్ర
- పాండిచ్చేరి తొలి ఇన్నింగ్స్ 337 ఆలౌట్
- మూడు వికెట్లు పడగొట్టిన కె.ఎస్.రాజు






**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధి అనంతపురం నవంబర్ 03:**

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న బీసీసీఐ కల్నల్ సికె నాయుడు ట్రోఫీ దేశీయ క్రికెట్ టోర్నమెంట్ అండర్-23 మ్యాచ్ రెండోవ రోజు ఆట ముగిసే సమయానికి ఆంధ్ర 184 పరుగులు చేసి 3 వికెట్లు కోల్పోయింది ఆంధ్ర బ్యాటర్ తేజ నిలకడగా ఆడుతూ 100 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచాడు ఓవర్ నైట్ స్కోర్ 268/4 పరుగులతో ఇన్నింగ్స్ ను ప్రారంభించిన పాండిచ్చేరి 69 పరుగులు మాత్రమే జోడించి 6 వికెట్లు కోల్పోయి 337 పరుగులకు ఆలౌట్ అయింది నియాన్ 141, ప్రిథ్వీ రాజన్ 60 పరుగులు తీశారు. ఆంధ్ర బౌలర్ కె.ఎస్ రాజు 3 వికెట్లు పడగొట్టాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ను ప్రారంభించిన ఆంధ్ర 69 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది, నాల్గోవ వికెటుకు తేజ, అభినవ్ కలసి - మిగతా2లో

# మహిళ క్రికెట్ జట్టు సరికొత్త చరిత్ర సృష్టించింది





-మొదటిపేజీ తరువాయి

ప్రదర్శనతో టీమిండియా వుమెన్స్ టీమ్ అద్భుతంగా రాణించింది. ఒక కలగా మిగిలిపోయిన వుమెన్స్ వరల్డ్ కప్ ను సాధించి భవిష్యత్తు క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలిచారు. క్రీడా రంగంలో మహిళల ప్రతిభ ప్రపంచానికి చాటి చెప్పిన ఈ విజయం చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడుతుంది. ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కి చెందిన లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ శ్రీ చరణి ప్రత్యేక అభినందనలు. రాష్ట్రం నుంచి భారత మహిళల క్రికెట్ టీమ్ తరుపున ప్రపంచ కప్ లో ఆడిన తొలి మహిళ క్రికెట్ ప్లేయర్ గా శ్రీ చరణి చరిత్రలో స్థానం దక్కించుకుంది అని పేర్కొన్నారు. అలాగే భవిష్యత్తులో కూడా టీమిండియా వుమెన్స్ క్రికెట్ టీమ్ సమిష్టి ప్రదర్శనతో రాణించి మరెన్నో విజయాలు కైవసం చేసుకోవాలని కేశినేని శివనాథ్ సానా సతీష్ బాబుఆకాంక్షించారు. రాబోవు రోజుల్లో ఆంధ్రాలో మహిళా క్రికెటర్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ సహకారంతో అన్ని జిల్లాలలోనూ మహిళా క్రికెటర్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు తయారు చేస్తామని ఇందుకోసం ఒక ప్రత్యేక కమిటీని నియమించి భారత మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ పర్యవేక్షణలో అభివృద్ధి చేస్తామని సానా సతీష్ బాబు అన్నారు ముంబైలో నిన్న జరిగిన ఫైనల్ పోటీలకు నారా లోకేష్ ప్రత్యేకంగా హాజరై మహిళా క్రికెటర్లను ఎంతగానో ప్రోత్సహించారని నారా లోకేష్ స్ఫూర్తితో మరింతగా ఆంధ్రాలో క్రికెట్ అభివృద్ధికి పనిచేస్తామని రాజ్యసభ సభ్యులు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సానా సతీష్ బాబు అన్నారు అన్ని జిల్లాలలోని అధ్యక్షులు కార్యదర్శులు ఇతర అపెక్స్ కౌన్సిల్ సభ్యులు సీనియర్ క్రికెటర్లు అందరి సూచనలు సలహాలతో క్రికెట్ అభివృద్ధి చేయడం జరుగుతుందని సానా సతీష్ బాబు అన్నారు

**భారత జట్టు విజయం మహిళా క్రికెట్ కు కీలక మలుపు**

**2005లోనే గెలవాల్సింది మచ్చా రామలింగారెడ్డి మాజీ రాష్ట్ర కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ మహిళా క్రికెట్ అసోసియేషన్**

భారత మహిళా క్రికెట్ జట్టు ప్రపంచ కప్ గెలవడం ద్వారా మహిళా క్రికెట్కు ఒక మలుపు లాంటిదని ప్రపంచ దేశాల్లో భారత మహిళా క్రికెట్కు ప్రత్యేక గుర్తింపు వచ్చినట్లు అయిందని మచ్చా రామలింగారెడ్డి మాజీ రాష్ట్ర కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ మహిళా క్రికెట్ అసోసియేషన్ అన్నారు 1983లో కపిల్ నాయకత్వంలో భారత జట్టు ప్రపంచ కప్ గెలవడంతో క్రికెట్ ఫీవర్ మొదలైందని ఇప్పుడు మహిళా క్రికెట్ ఫీవర్ మొదలవుతుందని అన్నారు భారత మహిళా క్రికెట్ జట్టు నిన్న జరిగిన ఫైనల్ పోటీలో బ్యాటింగ్ బౌలింగ్ రంగాల్లో అద్భుతంగా రాణించిందని అన్నారు 2005లో భారత మహిళా క్రికెట్ జట్టు ప్రపంచ కప్ గెలవాల్సి ఉందని కొద్దిలో అది మిస్ అయిందని 20 సంవత్సరాల తర్వాత అది సాధ్యమైందని మచ్చా రామలింగారెడ్డి అన్నారు 2005లో తాను కార్యదర్శిగా ఉండగా ప్రపంచకప్ రన్నర్స్ రావడంతో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి యువనే విధంగా ఆ రోజుల్లో మిథాలీ రాజ్ క్యాప్టెన్ కు 5 లక్షల రూపాయలు నగదు తో పాటు సిటీలో ఇంటి పట్టా ఇవ్వడం జరిగిందని సిటీలో ఇంటి పట్టా ఇవ్వడం జరిగిందని ఇది అప్పట్లో ఒక రికార్డు అని మచ్చ రామలింగారెడ్డి అన్నారు అప్పటి అధ్యక్షురాలు మంత్రి గీతారెడ్డి ఆంధ్రప్రదేశ్లో మహిళా క్రికెట్ అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశామని గుర్తు చేసుకుంటూ మహిళా క్రికెట్ బీసీసీఐలో విలీనం నా చేతులు మీదుగా జరిగిందని ఇప్పుడు భారత మహిళా క్రికెట్ జట్టు ప్రపంచ విజేతగా నిలవడం తనకు ఎంతగానో ఆనందాన్ని కలగజేస్తుందని ఇది ఒక మరిచిపోలేని ఆనందాన్ని ఇస్తుందని మచ్చా రామలింగారెడ్డి అన్నారు మహిళా క్రికెట్కు నిధులు లేని రోజుల్లో అన్ని జిల్లాలలో తిరిగి మహిళా క్రికెట్ ను స్థాపించడం జరిగిందని సొంత నిధులతో ఆ రోజుల్లో మహిళా క్రికెట్ ను అభివృద్ధి చేయడం జరిగిందని మచ్చ రామలింగారెడ్డి గుర్తు చేసుకున్నారు తెలంగాణలో ఆంధ్రాలో అన్ని జిల్లాలలో మహిళా క్రికెట్ అసోసియేషన్ లను ఏర్పాటు చేసి అన్ని జిల్లాలలో మహిళా క్రికెట్ టోర్నమెంట్ ని సొంత నిధులతో నిర్వహించడం జరిగిందని అన్నారురాబోవు రోజుల్లో దేశంలో మహిళా క్రికెట్ మరింత అభివృద్ధి చెందేందుకు ఈ విజయం ఎంతగానో దోహదపడుతుందని ఇది మహిళలు క్రికెట్ ఆడడానికి ముందుకు రావడానికి ఉపయోగపడుతుందని ఇది ఒక మంచి పరిణామం అని మచ్చ రామలింగారెడ్డి అన్నారు

# భారత పుత్రికలు చరిత్ర సృష్టించారు



**న్యూఢిల్లీ :** న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కాంక్లేవ్ని ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ప్రారంభించారు. ప్రైవేట్ రంగంలో పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించేలా వాతావరణం కల్పించేందుకు రూ.లక్ష కోట్ల నిధిని ఉపయోగించనున్నట్లు ప్రధాని తెలిపారు. ఈ సందర్భంగా ఐసీసీ వన్డే వరల్డ్ కప్ సాధించిన భారత జట్టును, బాహుబలి రాకెట్ను విజయవంతంగా నింగిలోకి పంపిన భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రోను ఆయన అభినందించారు. ఆయన మాట్లాడుతూ కార్యక్రమం సైన్స్కు సంబంధించిందని.. కానీ తొలుత క్రికెట్లో భారత్ సాధించిన అద్భుతమైన విజయం గురించి మాట్లాడుతున్నా నన్నారు. భారత మొత్తం తమ జట్టు సాధించిన విషయంతో సంతోషంగా ఉందని.. మహిళల జట్టు తొలి ప్రపంచకప్ని సాధించిందని.. ఇందుకు తాను మహిళా జట్టును హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాన్నారు. విజయాన్ని చూసి గర్విస్తు న్నానని.. ఈ విజయం దేశంలోని కోట్లాది మంది యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.ఆ తర్వాత భారీ ఉపగ్రహాన్ని అత్యంత బరువైన ఉపగ్రహాన్ని ప్రయోగించినం దుకు ఇస్రోను అభినందించారు. నిన్న భారత్ శాస్త్ర సాంకేతిక రంగంలో జెండా ఎగుర వేసిందని.. శాస్త్రవేత్తలు అత్యంత బరువైన కమ్యూనికేషన్ శాటిలైట్ను విజయవంతంగా ప్రయోగిం చారన్నారు. ఈ మిషన్, ఇస్రోతో సంబంధం ఉ?న శాస్త్రవేత్తలందరినీ తాను అభినందిస్తున్నానన్నారు. రూ.లక్ష కోట్ల నిధి ప్రైవేట్రంగంలో పరిశోధనలను ప్రోత్సహిస్తుం దన్నారు. ఈ రోజు శాస్త్ర సాంకేతిక ప్రపంచంలో కూడా గొప్పరోజని.. 21వ శతాబ్దంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిపుణులు కలిసి కొత్తతరం శాస్త్ర సాంకేతిక రంగాలకు మార్గదర్శకత్వం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పరిశోధన అభివృద్ధి ఆవిష్కరణ పథకాన్ని ప్రారంభించామని.. దానికి రూ.లక్ష కోట్ల నిధిని కేటాయించామన్నారు.'రూ.లక్ష కోట్లు మోదీ వద్దే ఉంటుందని మీరు అనుకోవచ్చు. అందుకే మీరు చప్పట్లు కొట్టడం లేదు. ఈ లక్ష కోట్లు మీ కోసం (శాస్త్రవేత్తలు). ఇది మీ సామర్థ్యాలను పెంపొందించడానికి. ఇది మీ కోసం కొత్త అవకాశాలను తెరవడానికి. ప్రైవేట్ రంగంలో కూడా పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించడమే మా ప్రయత్నం' అని పేర్కొన్నారు. భారతదేశం హై రిస్క్, అధిక ప్రభావ పరిశోధన ప్రాజెక్టులకు మద్దతు ఇస్తోందని ప్రధాని తెలిపారు. ఈ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులను సైన్స్ అండ్ టెక్నాలజీకి శక్తి కేంద్రంగా ఎదగడానికి ప్రోత్సహిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దేశంలో ఆధునిక ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థను పెంపొందించడానికి తమ ప్రభుత్వం గణనీయమైన సంస్కరణలను చేపట్టిందన్నారు.ఒక దశాబ్దంలో పరిశోధన వ్యయం రెట్టింపు అయ్యిందని.. మా ప్రభుత్వం ఆర్థిక నియంత్రణ, సముపార్జన విధానంలో గణనీయమైన సంస్కరణలు చేసిందని చెప్పారు.ఇది భారత్ ఆవిష్కరణ పట్ల నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాలలో పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి, వృద్ధి-అభివృద్ధికి కొత్త అవకాశాలను సృష్టించడానికి ప్రభుత్వం అనుసంధాన్ రీసెర్చ్ ఫౌండేషన్ను స్థాపించిందని తెలిపారు. దశాబ్దం కిందట భారత్లో మహిళలు దాఖలు చేసే పేటెంట్ల సంఖ్య ఏటా వంద కంటే తక్కువగా ఉండేదని.. ప్రస్తుతం ఈ సంఖ్య 5వేలకు పెరిగిందన్నారు. భారత్లో ూఇఓ విద్యను అభ్యసిస్తున్న వారిలో 43శాతం మంది మహిళలు ఉన్నారని.. ఇది ప్రపంచ సగటు కంటే చాలా ఎక్కువ అని ప్రధాని వివరించారు.

**దేశ మహిళల్లో ఆత్మవిశ్వాసానికి చిహ్నం**

క్రికెట్లో భారత పుత్రికలు చరిత్ర సృష్టించారని ప్రధాని నరేంద్రమోదీ హర్షం వ్యక్తంచేశారు. ఈ విజయం దేశ మహిళల్లో ఆత్మవిశ్వాసానికి చిహ్నమని అభివర్ణించారు. భారత మహిళా జట్టు తొలిసారి వన్డే ప్రపంచకప్ విజేతగా నిల వడంపై ఈ విధంగా స్పందించారు. బిహార్లోని సహర్సాలో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడు తూ.. ఎన్డీయే అంటే వికాసమని, మహాగఠ్ బంధన్ అంటే వినాశనమని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో మరోసారి ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడేలా తొలిసారి ఓటువేసే వారు తమ హక్కును వినియోగించుకోవాలని కోరారు. "నేను విదేశీ పర్యటనలకు వెళ్లినప్పుడు అక్కడి నేతలకు మఖానా బాక్స్లను కానుకగా అందజేశాను. ఇది బిహార్ కార్మికుల శ్రమకు నిదర్శనమని చెప్పాను. అలాగే కోసి నది వరదల ప్రభావాన్ని తగ్గించేలా శాశ్వత పరిష్కారం కోసం మేం కృషి చేస్తున్నాం" అని మోదీ అన్నారు. ఆర్జేడీ 'జంగల్ రాజ్'లో పోలీసులు కూడా సురక్షితంగా లేరని, చట్టాన్ని కాపాడేందుకు చర్యలు తీసుకున్న డీఎస్పీ సత్యపాల్సింగ్ను హత్య చేశారని విమర్శించారు.

# అనవసర అంశాలపైనే ప్రసంగాలు'



దేశాన్ని, బిహార్ను అవమానించారంటూ ప్రతిపక్ష నేతలందరిపై ప్రధాని నరేంద్ర మోదీ ముద్ర వేస్తున్నారని కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ విమర్శించారు. దీనికోసం కేంద్రంలో కొత్తగా 'అవమానాల మంత్రిత్వశాఖ'ను ఏర్పాటు చేయాలంటూ ఎద్దేవా చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సోన్బర్సాలో నిర్వహించిన ప్రచార సభలో ఈమేరకు ప్రసంగించారు. ప్రధాని అనవసర విషయాలన్నీ మాట్లాడుతున్నారని, కానీ.. రాష్ట్రంలో ఎన్డీయే సర్కారు అవినీతి, దుష్పరిపాలనపై మాత్రం నోరు మెదపడం లేదన్నారు. "అభివృద్ధి గురించి మాట్లాడటా నికి బదులుగా.. ప్రతిపక్ష నేతలు దేశాన్ని, బిహార్ను అవమానిస్తున్నారంటూ ప్రధాని మోదీ పదేపదే ఆరోపిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ వ్యవహారాలపైనే ఎక్కువ దృష్టి సారించినట్లు కనిపిస్తోంది. కాబట్టి.. దీని కోసం నూతనంగా 'అవమానాల శాఖ'ను ఏర్పాటు చేయాలి" అని ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో రాష్ట్రానికి వరాలు ప్రకటించే ముందు.. గత 20 ఏళ్లలో ఎన్డీయే సర్కారు ఏం చేసిందో మోదీ, అమిత్ షా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బిహార్ ప్రభుత్వాన్ని నీతీశ్ కుమార్ నడపడం లేదని.. ప్రధాని, ఇతర వ్యక్తులు దిల్లీ నుంచి రిమోట్ కంట్రోల్ ద్వారా నియంత్రిస్తున్నారని ప్రియాంక పేర్కొన్నారు. ప్రజల ఓటు హక్కును లాక్కొనేందుకు చూస్తున్నారని ఆరోపించారు. స్థానికంగా ఉద్యోగ అవకాశాలు లేకపోవడంతోనే యువత ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వస్తోందన్నారు. ఉపాధి కల్పించే ప్రభుత్వ రంగ సంస్థలను భాజపా సన్నిహిత కార్పొరేట్లకు అప్పగించారని ఆరోపిం చారు. ఇదిలా ఉండగా.. ఛఠ్ పూజ, మహా కుంభమేళాలను ప్రతిపక్ష నేతలు అవమానించారంటూ ప్రధాని మోదీ ఆదివారం ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ప్రియాంక గాంధీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## సూపర్ సెంచరీ చేసిన తేజ

-మొదటిపేజీ తరువాయి

115 పరుగుల భాగ్యాస్వామ్యం నెలకొల్పడంతో ఆంధ్ర జట్టు రెండో రోజు ఆట ముగిసే సమయానికి 184 పరుగులు తీశారు ఇంకా ఆంధ్ర జట్టు 153 పరుగుల వెనుకంజలో ఉంది తేజ 100 పరుగులు, అభినవ్ 44 పరుగులతో క్రీజులో వున్నారు. ఈ మ్యాచ్ లకు అంపైర్లుగా అభిజిత్, దేశముఖ్, వాసుకి, స్కోరర్ గా షణ్ముఘం, చైతన్య నిర్వహించారు. ఈ మ్యాచ్ ను డి.శివకుమార్ జనరల్ మ్యానేజర్ ఏసీఏ, ఆదిత్య వర్మ ఆపరేషన్ మ్యానేజర్ ఏసీఏ, పి.శ్రీ నిరంజన్ లాజిస్టిక్స్ ఏసీఏ, భీమలింగా రెడ్డి సెక్రెటరీ ఏడిసిఏ, మురళి కృష్ణ జాయింట్ సెక్రెటరీ ఏడిసిఏ, షబ్బీర్ ట్రెజరర్ ఎడిసిఏ పర్యవేక్షించారు.

## త్వరలో ఆదరణ-3 పథకం అమలు

**అమరావతి :** ఆదరణ-3 పథకం అమలుపై బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత కీలక ప్రకటన చేశారు. విజయవాడలో సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. త్వరలో ఆదరణ-3 పథకం అమలు చేయబోతున్నట్లు వెల్లడించారు. అలానే ఈ పథకానికి రూ. వెయ్యి కోట్లు వెచ్చించబోతున్నట్లు మంత్రి సవిత చెప్పారు. ఆదరణ-3 పథకం అమలుపై బీసీ కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లతో వర్క్షాప్ నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. నకిలీ మద్యం కేసుపై కూడా మంత్రి సవిత స్పందించారు. ఈ కేసుపై వైసీపీ సీబీఐ విచారణ కోరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 'బాబాయి గొడ్డలిపోటు'పై సీబీఐ దర్యాప్తును వైసీపీ ఎందుకు కోరట్లేదని ఆమె ప్రశ్నించారు. ఆదరణ-3 పథకం అమలు చేయాలని ఇప్పటికే కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో కులవృత్తిదారులకు అవసరమయ్యే అత్యాధునిక పరికరాలను ఎంపిక చేసుకునేందుకు ఈ పథకం ఉపయోగపడనుంది. గతంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఆదరణ-2లో రాష్ట్రస్థాయిలో పరికరాలను ఎంపిక చేసి ఆ తర్వాత లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అయితే ఆదరణ-3లో భాగంగా లబ్ధిదారులే తమకు కావాల్సిన పరికరాలను ఎంపిక చేసుకునే అవకాశం కల్పించింది. ఆదరణ-2(%ూఝుతీుఋ ూఎష్ట్రవఎవ%) సమయంలో 90శాతం రాయితీతో పరికరాలను అందజేస్తారు.. మిగిలిన 10శాతం లబ్ధిదారుడు చెల్లించాల్సి ఉంటుంది. ఆదరణ-3లో కూడా ఇదే విధానం ఉంచనున్నట్లు తెలుస్తోంది.

## అంత కాన్ఫిడెన్స్ ఎందుకో

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చాలా కాన్ఫిడెన్స్ తో ఉన్నారు. కూటమితో మరికొన్నేళ్ల పాటు తమకు తిరుగులేని విజయం దక్కుతుందని ఆయన భావిస్తున్నారు. అందుకే చంద్రబాబు పార్టీ కేంద్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నేతలతో జరిగిన సమావేశంలో టీడీపీ ఇక ఎప్పుడూ ప్రతిపక్షంలో ఉండదని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎవరికైనా ఇలాంటి ఆలోచనలు రావడం సహజం. ఆ మాత్రం కాన్ఫిడెన్స్ ఉండటంలో తప్పులేదు. అలాగని అతి విశ్వాసానికి పోతే గెలిపించేది ప్రజలు అని గుర్తుంచుకోవాలన్నది అందరూ గమనించుకోవాలి. గత ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ కూడా వైసీపీ ముప్ఫయి ఏళ్ల పాటు అధికారంలో కానసాగుతుందని చెప్పారు. మొన్నటి ఎన్నికలలో ఏమైంది దేశంలో ఎక్కడ చూసినా... కేవలం ఆంధ్రప్రదేశ్ రాజకీయాలే కాదు.. పొరుగున ఉన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూడా అదే ధీమాతో ఉన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తనను ప్రజలు శాశ్వతంగా తననే ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటారని భావించారు. పదేళ్ల తర్వాత ఫాం హౌస్ కు పరిమితం చేశారు. ఇక ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఐదు సార్లు ముఖ్యమంత్రిగా గెలిచినా సరే.. చివరకు మొన్నటి ఎన్నికల్లో ఆయనను ఇంటికి పంపారు. ఇలాంటి ఉదాహరణలు దేశంలో ఎన్నో ఉన్నాయి. ప్రతిపక్షంలో ఉండదని చంద్రబాబు అనడం నేతల్లోనూ, క్యాడర్ లోనూ ఆయన ఉత్సాహంతో పాటు జోష్ పెంచేందుకే అయినా ఎవరూ రాజకీయాల్లో అధికారంలో ఉండటం శాశ్వతంగా ఉండదని దేశంలోనే అనేక రాష్ట్రాల్లో చూసిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ప్రస్తుతం ఏర్పడిన తర్వాత అంతా బాగుందని అనుకుంటే పరవాలేదు కానీ.. పూర్తిగా తమకు అనుకూలంగా ఉందని భావించడం మాత్రం చంద్రబాబు అతి విశ్వాసానికి నిదర్శనమనే చెప్పాలి.

## అభివృద్ధి వికేంద్రీకరణే తమ ప్రభుత్వం లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

విశాఖపట్నం వేదికగా నిర్వహించనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు 300 మంది పారిశ్రామికవేత్తలు తరలి రానున్నారన్నారు. ఈ సదస్సులో 410 ఒప్పందాలపై సంతకాలు చేయబోతున్నట్లు మంత్రి నారా లోకేశ్ వివరించారు. ఈ భాగస్వామ్య సదస్సుకు కేవలం కంపెనీలను ఆహ్వానించడమే కాదని.. అక్కడ ఎకో సిస్టం క్రియేట్ చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. ఏపీకి నవంబర్ మాసంలో పలు ప్రాజెక్టులు రాబోతున్నాయని చెప్పారు. ప్రోత్సాహకాల అంశంలో ఏపీతో పొరుగు రాష్ట్రాలు పోటీ పడవచ్చునని పేర్కొన్నారు. దేశ ఎఫ్డీఐ చరిత్రలో అతిపెద్ద పెట్టుబడి గూగుల్ పెట్టబోతుందని ఆయన వివరించారు. స్వదేశీ పెట్టుబడుల సాధనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని గుర్తు చేశారు. నెల్లూరులో బీపీసీఎల్ సంస్థ రూ. లక్ష కోట్ల పెట్టుబడి పెడుతుందన్నారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నం వేదికగా సీఐఐ భాగస్వామ్య సదస్సును చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఈ సదస్సుకు వివిధ దేశాల నుంచి పలు కంపెనీ ప్రతినిధులు, వివిధ సంస్థల సీఈవోలతోపాటు ఉన్నతాధికారుల బృందాలు భారీగా తరలిరానున్నాయి. అందుకు తగిన ఏర్పాట్లను ఇప్పటికే ప్రభుత్వం చేపట్టింది. ఈ భాగస్వామ్య సదస్సు విజయవంతం చేసేందుకు ప్రభుత్వం అన్ని శాఖల సమన్వయంతో ముందుకు వెళ్తుంది. మరోవైపు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేశ్, పి. నారాయణ వేర్వేరుగా వివిధ దేశాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా దేశాల ఉన్నతాధికారులు, వివిధ సంస్థల సీఈవోలతో వరుసగా సమావేశాలు నిర్వహించారు. ఆ క్రమంలో ఏపీ రాజధాని అమరావతితోపాటు రాష్ట్రాభివృద్ధి కోసం తమ ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వారికి సోదాహరణగా వివరించారు. అలాగే నవంబర్లో నిర్వహించే భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని వారిని కోరారు. ఈ నేపథ్యంలో ఈ సదస్సుకు భారీగా పలు దేశాల ప్రతినిధులు తరలి రానున్నారు.

## హిందూజా గ్రూప్తో ఒప్పందం కుదిరింది

-మొదటిపేజీ తరువాయి

ఈ పరివర్తనాత్మక భాగస్వామ్యం రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**ఒప్పందంలోని కీలక ప్రాజెక్టులు ఇవే**

ఈ ఎంవోయూలో భాగంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో హిందూజా గ్రూప్ భారీ ప్రాజెక్టులను చేపట్టనుంది. విద్యుత్ ప్లాంట్ విస్తరణ (విశాఖపట్నం): విశాఖపట్నంలో ఇప్పటికే ఉన్న 1,050 మెగావాట్ల హెచ్ఎన్పీసీఎల్ ప్లాంట్ సామర్థ్యాన్ని అదనంగా మరో 1,600 మెగావాట్లు (2%ఞ%800 మెగావాట్లు) పెంచనున్నారు. పరిశ్రమలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడమే ఈ విస్తరణ ముఖ్య ఉద్దేశం.

పునరుత్పాదక ఇంధనం (రాయలసీమ): రాయలసీమ ప్రాంతంలో భారీ సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయనున్నారు. దీని ద్వారా ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛ ఇంధన సామర్థ్యం గణనీయంగా పెరగనుంది. ఈవీ తయారీ యూనిట్ (మల్లవల్లి, కృష్ణా): కృష్ణా జిల్లా మల్లవల్లిలో అత్యాధునిక ఎలక్ట్రిక్ బస్సులు, తేలికపాటి వాహనాల తయారీ ప్లాంట్ను ఏర్పాటు చేస్తారు. ఇది పర్యావరణహిత రవాణాను ప్రోత్సహించడానికి దోహదపడుతుంది. ఈవీ ఛార్జింగ్ నెట్వర్క్ (రాష్ట్రవ్యాప్తంగా): ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా ఛార్జింగ్ స్టేషన్ల నెట్వర్క్ను హిందూజా గ్రూప్ ఏర్పాటు చేయనుంది. ఈ భారీ పెట్టుబడులతో రాష్ట్రంలో పారిశ్రామిక వాతావరణం మరింత మెరుగుపడటంతో పాటు, స్థానికంగా వేలాది మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది.


## త్వరలో ఆదరణ-3 పథకం అమలు

**అమరావతి :** ఆదరణ-3 పథకం అమలుపై బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత కీలక ప్రకటన చేశారు. విజయవాడలో సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. త్వరలో ఆదరణ-3 పథకం అమలు చేయబోతున్నట్లు వెల్లడించారు. అలానే ఈ పథకానికి రూ. వెయ్యి కోట్లు వెచ్చించబోతున్నట్లు మంత్రి సవిత చెప్పారు. ఆదరణ-3 పథకం అమలుపై బీసీ కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లతో వర్క్షాప్ నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. నకిలీ మద్యం కేసుపై కూడా మంత్రి సవిత స్పందించారు. ఈ కేసుపై వైసీపీ సీబీఐ విచారణ కోరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 'బాబాయి గొడ్డలిపోటు'పై సీబీఐ దర్యాప్తును వైసీపీ ఎందుకు కోరట్లేదని ఆమె ప్రశ్నించారు. ఆదరణ-3 పథకం అమలు చేయాలని ఇప్పటికే కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో కులవృత్తిదారులకు అవసరమయ్యే అత్యాధునిక పరికరాలను ఎంపిక చేసుకునేందుకు ఈ పథకం ఉపయోగపడనుంది.

# విజయవాడలో వసుధ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ను ప్రారంభించిన మంత్రి లోకేష్

**అంకుశం ప్రతినిధివిజయవాడ: నవంబర్ 3:** విజయవాడ ఐటీఐ కాలేజ్ రోడ్డులో నూతనంగా నిర్మించిన వసుధ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా హాస్పిటల్ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ కు నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం మంగళవాయిద్యాలు, మంత్రోచ్చారణల మధ్య వసుధ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆపరేషన్ థియేటర్, ఐసీయూ, వీఐపీ, ఏసీ జనరల్ వార్డులను పరిశీలించారు. ఆసుపత్రి మొత్తం కలియతిరిగి అందుబాటులోని సౌకర్యాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి లోకేష్ ను ఆసుపత్రి



నిర్వాహకులు ప్రత్యేక జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. అందరితో కలిసి మంత్రి ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో వసుధ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఎండీ జి.లక్ష్మీ కుమార్,



సీఈవో కె.సుధాకర్ తో పాటు ఎంపీ కేశినేని చిన్ని(శివనాథ్), మంత్రి కొల్లు రవీంద్ర, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న హోం మంత్రి అనిత

**– రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించిన మంత్రి**

**అంకుశం ప్రతినిధి విశాఖపట్నం నవంబర్ 3:** కష్టమంటే చాలు క్షణం ఆలోచించకుండా ఆపన్న హస్తం అందించే హోంమంత్రి అనితమ్మ మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. యలమంచిలి సమీపంలో రోడ్డుప్రమాదం జరిగింది. అదే సమయంలో విశాఖపట్నం నుంచి నక్కపల్లి వెళ్తున్న అనితమ్మ ఘటన చూసి చలించిపోయారు. కాన్వాయ్ ఆపి స్వయంగా వారిని కాపాడేందుకు శ్రమించారు. క్షతగాత్రులకు సపర్యలు చేయడంతో పాటు దగ్గరుండి వాహనాల్లో వారిని యలమంచిలి ప్రభుత్వాస్పత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు. స్వయంగా క్షతగాత్రులకు సాయం చేస్తూ వారిని అంబులెన్సుల్లోకి ఎక్కించడమే కాకుండా సిబ్బందికి



సూచనలిస్తూ వారిని వేగంగా ఆస్పత్రికి తరలించారు. వెంటనే యలమంచిలి ప్రభుత్వాస్పత్రికి వెళ్లారు. దగ్గరుండి మరీ వారి వైద్యసేవలను పరిశీలించారు. అమ్మలా మారి వారికి సపర్యలు చేస్తూ.. వారిలో ధైర్యం నింపారు. ఓ



సామాన్య మహిళలా మారి గాయపడిన వారికి సపర్యలు చేస్తూ, వారిని ఓదారుస్తూ నిలబడిన హోంమంత్రిని చూసి ప్రజలు నాయకురాలంటే ఇలా ఉండాలి అని అభినందిస్తున్నారు.

# బాలల సంరక్షణ కేంద్రాలను తరచూ తనిఖీ చేయాలి...

**– సంరక్షణ కేంద్రాలన్నీ లైసెన్సు పొందాలి...**

**– జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణన్ శర్మ**

**అంకుశం న్యూస్ అనంతపురం, నవంబర్ 3:** జిల్లాల ప్రస్తుతం ఉన్న బాలల సంరక్షణ కేంద్రాలను సంబంధిత శాఖ అధికారులు తనిఖీ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో బాలల సంరక్షణ కేంద్రాల జిల్లా స్థాయి సిఫారసు కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కమిటీ చైర్ పర్సన్ రాజ్యలక్ష్మి మరియు ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ అధికారి అరుణ, జిల్లా రిజిస్టర్ భార్గవ్, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి అర్చన, డిపిఓ ఖలీల్, డిసిపిఓ మంజునాథ్ స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బాలల సంరక్షణ కేంద్రాలలో బాలలకు సక్రమంగా పౌష్టిక ఆహారం అందించాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు.అలాగే ఆరోగ్య రక్షణ మంచి వాతావరణం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని 10 అర్హత కలిగిన చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూట్లకు సంబంధించి జిల్లాస్థాయి సిఫారసు కమిటీ



ఆమోదచర్యలనుతీర్మానించింది. గుంతకల్లు కేంద్రానికి సంబంధించి పూర్తిస్థాయిలో కేంద్రాన్ని తనిఖీ చేసి తగిన వివరాలతోతదుపరికార్యాచరణ సిద్ధం చేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. పిల్లల సంరక్షణ బాధ్యతల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఎలాంటిసమస్యలు లేకుండా బాలల సంరక్షణ కొరకు అవసరమైన మేరకు చర్యలుతీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు .ప్రస్తుతం జిల్లాలో చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ లైసెన్స్ కొరకు 11 మంది దరఖాస్తు చేసుకోగా ఇందులో ఈరోజు 10 మందికి ప్రొవిజన్ రిజిస్ట్రేషన్ ప్రభుత్వ నియమ నిబంధన మేరకు



మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మిగిలిన గుంతకల్ చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ కు సంబంధించి దరఖాస్తును పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ కూడా కేంద్రాల నమోదు కానీ పిల్లల సంరక్షణ కేంద్రాలు ఉండకూడదని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు. పిల్లల సంరక్షణలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకూడదని పిల్లల సంక్షేమమే ధ్యేయంగా కేంద్రాల పనితీరు మంచి వాతావరణంలోకొనసాగించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. కేంద్రాల పనితీరు పై ఫిర్యాదులు రాకూడదని ఆయా కేంద్రాల నిర్వాణ సరిగా లేదని ఫిర్యాదులు వస్తే వాటిని రద్దు చేస్తామని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు.

## కేశినేని శివనాథ్ ను కలిసి రెండు తెలుగు రాష్ట్రాల ప్రెస్ అకాడమీ చైర్మన్లు

**అంకుశం న్యూస్ విజయవాడ నవంబర్ 3:** ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్,



తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి మర్యాద పూర్వకంగా ఎంపీ కేశినేని శివనాథ్ ను కలిశారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో ఎంపీ కేశినేని శివనాథ్ ను ఐ.జె.యు, ఎ.పియు.డబ్ల్యూ, జె నేతలతో కలిసి రెండు తెలుగు రాష్ట్రాల ప్రెస్ అకాడమీ చైర్మన్లు సోమవారం కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ ప్రస్తుతం మీడియాలో నెలకొన్న పరిస్థితుల గురించి, పలు రాజకీయ అంశాలపై చర్చించుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఐ.జె.యు జాతీయ కార్యదర్శి డి.సోమసుందరరావు, ఎ.పి.యు.డబ్ల్యూ.జె రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వి.సుబ్బారావు, ఎ.పి.యు.డబ్ల్యూ.జె ప్రధాన కార్యదర్శి కంచల జయరాజ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు.

**జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్**

**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి , నవంబర్, 3 :** నాణ్యతే ప్రామాణికంగా అర్జీల పరిష్కారం, అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపుహాల్లో.. ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ తోపాటు జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఇంఛార్జి డిఆర్వో సూర్యనారాయణ రెడ్డి, పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ మాట్లాడుతూ.... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ,



రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భూ సమస్యల పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, పెన్షన్ ల మంజూరు తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పించారు.

ఈ రోజు కార్యక్రమంలో మొత్తం 306 అర్జీలు రాగా వాటిపై తగు చర్య తీసుకొని పరిష్కరించు నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఎండార్స్ చేయడం జరిగింది.

## ఎన్ఓసీ ఒకచోట ఫిట్టింగ్ మరోచోట

**-415 కు ఎన్ఓసీ తీసుకొని ప్రభుత్వ భూమిలో బోరు, కరెంటు ట్రాన్స్ ఫారం ఏర్పాటు**

**– నోటీసులు జారీచేసిన విద్యుత్ శాఖ**




**.పోరుమామిళ్ల, నవంబర్ 03(అంకుశం పత్రిక):** రంగసముద్రం పంచాయితీ, నర్సింగ్ పల్లి గ్రామం సర్వేనెంబర్ 622 ప్రభుత్వ భూమిలో బోరు, కరెంట్ ట్రాన్స్ ఫార్మర్ వున్నాయని గతంలో పలు పత్రికల్లో వార్తా కథనాలు రావడం జరిగింది. పత్రికల్లో వచ్చిన వార్తల ఆధారంగా మేము విచారణ చేయడం జరిగిందని, సర్వే నెంబర్ 415 లో వుండవలసి కరెంటు సర్వీస్ సర్వే నెంబర్ 622 ప్రభుత్వ భూమిలో ఉండడం గమనించడం జరిగిందని పోరుమామిళ్ల ఎలక్ట్రిసిటీ ఏఈ మహేష్ సోమవారం విలేకరులతో చెప్పడం జరిగింది. సర్వే నెంబర్ 415 లోకి ఎన్ఓసీ తీసుకొని ప్రభుత్వ భూమి అయిన 622లో బోరు, ట్రాన్స్ ఫార్మర్ వేసినందుకు సదరు వినియోగదారురాలయిన ఇండ్ల చెన్నమ్మకు (భర్త వెంకట సుబ్బా రెడ్డి) నోటీసులు జారీచేయడం జరిగిందని, చర్యలు తీసుకుంటామని విద్యుత్ ఏఈ మహేష్ చెప్పడం జరిగింది.

## చట్ట పరిధిలో పరిష్కారం చూపండి

**– జిల్లా ఎస్పీ పి.జగదీష్**

**– ప్రజల నుండీ 105 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ జగదీష్**





**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం నవంబర్ 3:** అనంతపురం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పోలీస్ శాఖ నిర్వహించేప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చే ప్రతీ పిటీషన్ ను చట్ట పరిధిలో విచారించి పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు జిల్లా ఎస్పీ గారు ఈరోజు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్ ( ప్రజా సమస్యల పరిష్కార వేదిక ) కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలమూలల నుండీ వచ్చిన ప్రజల నుండీ ఎస్పీ గారు 105 ఫిర్యాదులు స్వీకరించారు. పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈకార్యక్రమంలో అనంతపురం మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కార్తీక సమారాధన

**– విలేకరులకు నిర్వహించిన ప్రత్యేక డ్రా లో అంకుశం జిల్లారిపోర్టర్ కి మొదటి బహుమతి**



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 03:** కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అనపర్తి మండలం దుప్పలపూడి నేషనల్ వెంకటరెడ్డి తోటలో ఘనంగా నిర్వహించిన కార్తీక వన సమారాధనలో విలేకరులకు ప్రత్యేక డ్రా నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. లక్కీ డ్రా లో అనపర్తి ప్రెస్ క్లబ్ కు చెందిన పోతంశెట్టి శ్రీనివాసరెడ్డి(పాల శ్రీను) కి మొదటి బహుమతి వెండి లక్ష్మి దేవి విగ్రహం,మల్లిడి రాధా కృష్ణారెడ్డి కి రెండో బహుమతి డిజిటల్ ఎయిర్ ఫ్రైయర్ దక్కడం విశేషం. డ్రాలో బహుమతి అందుకున్న శ్రీనివాసరెడ్డి, రాధాకృష్ణా రెడ్డి కి అనపర్తి ప్రెస్ క్లబ్ సభ్యులు, తోటి మీడియా మిత్రులు, స్నేహితులు అభినందించారు.

## అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే నల్లమిల్లి






**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 03:** పెదపూడి మండలం ఏపీ త్రయంలో అగ్ని ప్రమాదంలో దగ్ధమైన శ్రీమతి వల్లూరి మసారమణి ఇంటిని పరిశీలించి,వారి కుటుంబాన్ని పరామర్శించి,ప్రభుత్వం అండగా ఉంటు%శీ%దాన్ని భరోసానిచ్చిన ఎమ్మెల్యే. ఏపీ త్రయం గ్రామ టిడిపి నాయకుల సౌజన్యంతో 2000/- రూపాయలు,25 కేజీల బియ్యం వారి కుటుంబానికి అందచేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో పెదపూడి మండలం కూటమి నాయకులు, ఏపీ త్రయం గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశ్రాంతి భవనాన్ని ప్రారంభించిన ఫౌండేషన్ చైర్మన్, మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీదేవి



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 03:** రామచంద్రపురం ఏరియా ఆస్పత్రిలో నిర్మించిన రోగుల విశ్రాంతి భవనాన్ని సత్యంవాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, పురపాలకసంఘం చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవిలు ప్రారంభించారు. తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆస్పత్రికీ వచ్చే రోగుల కోసం విశ్రాంతి భవనాన్ని నిర్మించిన రిటైర్డ్ లైన్ ఇన్ స్పెక్టర్ అబ్దుల్ కరీం ను వాసంశెట్టి సత్యం, గాదంశెట్టి శ్రీదేవీలు అభినందించారు. సామాజికసేవలో ముందుండే అబ్దుల్ కరీంను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని వారు కోరారు. గతంలో కూడ కరీం రామచంద్రపురం పట్టణంలోని ముస్లింల శ్మశాన వాటికను అభివృద్ధి చేయడంతో పాటు ఉర్దూ పాఠశాలలో వంటగది, ఉర్దూ పాఠశాల భవనాన్ని నిర్మించి ఎందరికో మార్గదర్శకులుగా నిలిచారని వారు కొనియాడారు. తమ ఉన్నతికి కన్నవాళ్ళు పడ్డ కష్టానికి కొంతవరకైనా రుణం తీర్చుకునే ప్రయత్నం చేయాలంటారు పెద్దలు. అదే బాటలో అబ్దుల్ కరీం పయనిస్తూ తమ తల్లిదండ్రులపై ఉన్న ప్రేమను చాటుకోవడానికి వారి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని వాసంశెట్టి సత్యం కొనియాడారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ అమ్మాజీ, గాదంశెట్టి శ్రీధర్ ,గడి గోవింద్,తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు కోడిగుడ్లపాడు గ్రామంలో ఘనంగా తిరివీధి వెంకటస్వామి 5వ వర్ధంతి



**కనిగిరి నవంబర్ 3 అంకుశం న్యూస్:** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామంలో దివంగత తిరివీధి వెంకటస్వామి 5వ వర్ధంతి కుటుంబ సభ్యులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరివీధి వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీలోని ఇరిగినేని నగర్, పోతవరం, జంగాలపల్లె, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు తినుబండారాలను తిరివీధి హజరత్, దారపనేని నరసింహనాయుడు తిరివీధి వెంకటస్వామి జ్ఞాపకార్థం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరివీధి వెంకటస్వామి గ్రామంలో సౌమ్యులు, అజాతశత్రువు,మంచికి మారుపేరు అని కొనియాడారు.

# వ్యవసాయం మార్కెట్ పై నిత్యం నిఘా ఉండాలి

**- ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**



**అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 3:** వ్యవసాయ మార్కెట్ యార్డు పై ప్రత్యేకమైన నిఘా ఉండాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముందుగా వ్యవసాయ మార్కెట్ యార్డు అధికారులతో జరిగిన సమావేశంలో పలు అంశాల గురించి ఎమ్మెల్యే ఆరా తీశారు. పశువుల సంత, చీనీ మార్కెట్ తో పాటు ఇతర వాటిలో రికార్డులు సరిగా ఉండాలన్నారు. రైతులకు ఎక్కడా ఇబ్బంది ఉండకూడదని.. అలాగే అదనంగా వసూళ్లు చేయడం వంటివి ఉండకూడదన్నారు. ఏ రోజైనా సరే తానే ప్రత్యక్షంగా వచ్చి రికార్డులు, అక్కడి పరిస్థితులు చూస్తానన్నారు. ఎక్కడా తేడా ఉన్నా.. సంబంధిత సిబ్బంది, అధికారులపై చర్యలు ఉంటాయన్నారు. రైతులకు మార్కెట్ యార్డులో మౌళిక వసతులు కల్పించాలన్నారు. బీసీ సంక్షేమశాఖ వసతిగృహాల వార్డెన్లతో జరిగిన సమీక్షలో.. హాస్టల్స్ లో ఎంత మంది పిల్లలున్నారు... వారికి అక్కడ అందుతున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందాలన్నారు. అమ్మాయిల వసతి గృహాల వద్ద భద్రత ఉండాలని.. వార్డెన్ల నిఘా ఉండాలన్నారు. అనుమతి లేకుండా బయట వ్యక్తులు లోనికి రాకూడదన్నారు. వసతి గృహాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఏపీఎంఎస్ఐడీసీ ఇంజనీర్ తో జరిగిన సమావేశంలో ఆసుపత్రుల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి గురించి తెలుసుకున్నారు. పాతూరు సీడీ ఆసుపత్రితో పాటు ప్రభుత్వాసుపత్రిలలో పెండింగ్ పనులు ఎంత వరకు వచ్చాయని ఆరా తీశారు. పనులు వేగంగా జరగాలని, నాణ్యతతో ఉండాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు...

# చంద్రబాబు పేదవాడికి వైద్యం దూరం చేయాలన్నదే లక్ష్యం

**- ఉరవకొండ నియోజకవర్గంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం.**






**అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 3:** చంద్రబాబు నాయుడు పేదవాడికి వైద్యం దూరం చేయాలన్నదే లక్ష్యంగా తమ మనుషులకు మెడికల్ కళాశాలలను అప్పజెప్పడానికి కుట్ర చేస్తున్నారని ప్రజలందరూ తిరగబడాలని వైయస్సార్సీపి ఉరవకొండ నియోజకవర్గం ఇన్చార్జ్ వై విశ్వేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ ఉరవకొండ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన "ప్రజా ఉద్యమం" కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఉరవకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వై విశ్వేశ్వర్ రెడ్డిమాట్లాడుతూ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేసి పేదలకు విద్య వైద్యం దూరం చేయాలని చూస్తున్నారని అన్నారు..ఫీజులు చెల్లించుకోలేని పేద విద్యార్థులు వారి ప్రతిభ ఆధారంగా నైపుణ్యంతో వైద్య విద్యను అభ్యసించడానికి ఎంతో ఇష్టంగా ఉన్నారు. మీరు చేసే ఈ ప్రైవేటీకరణ వలన పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.. కేవలం చంద్రబాబు నాయుడు గారి బినామీలకు ఈ మెడికల్ కాలేజీలను అప్పచెప్పి వారి ద్వారా వైద్య విద్యను వ్యాపారంగా మలుచుకోవాలని ఒక దురదృష్టితో ముందుకు వెళ్తున్నారు అని మండిపడ్డారు. రాజధాని అంటూ లక్షల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు కానీ కోట్లాది మంది పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించే ఆధునిక దేవాలయాల కోసం ఈ ప్రభుత్వం 5వేల కోట్లు ఖర్చు చేయలేదా..? ఈ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ ముందుకు రావాలని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మండల నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు..

# పాపంపేటలో భూములు ఆక్రమిస్తున్నారు కాపాడండి

**- జాయింట్ కలెక్టర్ తో నిజ నిర్ధారణ కమిటీ కన్వీనర్ సాకే హరి**



**అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 3:** పాపంపేటలో ఇల్లు నిర్మించుకొని జీవిస్తున్న ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని భూ బాధితుల నిజ నిర్ధారణ కమిటీ కన్వీనర్ సాకే హరి పేర్కొన్నారు. సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మను నిజ నిర్ధారణ కమిటీ సభ్యులతో కలసి పాపంపేట భూ బాధితులకు న్యాయం చేయాలని కబ్జాదారులను కఠినంగా శిక్షించాలని సాకే హరి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. పాపంపేట పొలంలో దాదాపు 130సర్వే నంబర్లలో 932 ఎకరాల భూమి ఉందని అందులో 1910 నుండే భూ క్రయ,విక్రయాలు మొదలై 1964లో నెల్లూరు సెటిల్ మెంట్ జరిగిందని అప్పటి నుండి అనేక మంది చేతుల్లో భూములు మారాయన్నారు. చిరు ఉద్యోగులు బ్యాంకుల్లో రుణాలు పొంది ఇల్లు నిర్మాణాలు చేపట్టారని అటువంటి వారిని కబ్జాదారులు నిత్యం బెదిరిస్తూ లక్షల గుంజుతున్నారని వాపోయారు. వంద ఏళ్ళు తర్వాత వారుసులనే సాకు చూపి కాలి స్థలాలు మాత్రమే తీసుకుంటామని ఇల్లు కట్టుకున్నోళ్లతో లోపాయికారి ఒప్పందాలు చేస్తున్నారు. భూ వ్యాపార దళారీలు 22ఎకరాలు రిజిస్టర్ జీపీ చేయించున్నారంటే అసలు సూత్రదారులను బయటకు లాగలన్నారు. గతంలో 14ఇల్లును కూల్చి 68సెంట్లు ఆక్రమించుకొని పాపం మూట కట్టుకున్నారు. ఇప్పుడు ఏకంగా గ్రామం మొత్తం 15 వేల ఇళ్ళును కాలి చేయించి కోట్లు కొళ్లగొట్టాలని జరుగుతున్న కుట్రలను నిజ నిర్ధారణ కమిటీ అడ్డుకుంటుందన్నారు. ఇప్పటికే బాదితులను కలసి భూ మాపియాపై చర్చలు జరిపామని సమిష్టి పోరాటలతోనే పాపంపేట భూ బాదితులను కాపాడుకుంటామన్నారు. కార్యక్రమంలో రాయలసీమ ప్రజా సమితి శంకర కుళ్లాయప్ప. బేడ బుడగ జంగం అంజి. ఐఎఫ్ టీయూ దావీదు. ఎమ్మార్పిఎస్ గోవిందు. రాయల సీమ విద్య వంతుల వేదిక వెంకటేష్. నవ యువ సమాఖ్య విశ్వనాథ్. ఎస్సీ,ఎస్టీ జేఏసీ ధనుంజయ్య. సుంకన్న. నాగరాజు. మురళి తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను వేగంగా పరిష్కరించాలి...

**- జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**


**- పి జి ఆర్ ఎస్ కు 435 అర్జీలు**



**అంకుశం న్యూస్అనంతపురం, నవంబర్ 3:** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆర్జీలను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్,డిఆర్ఓఏ.మాలోల, డిప్యూటీ కలెక్టర్ ఆనంద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 435 ఆర్జీలను స్వీకరించడం జరిగింది.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ..ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలనువేగంగాపరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు నిర్ణీత గడువులోపు పరిష్కారం చూపించాలన్నారు. అర్జీలను నాణ్యతతోపరిష్కరించాలన్నారు. సీఎం పేషీ, మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు ఇతర ప్రతినిధులు సిఫారసు చేసిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు డిఆర్ఓ మలోలా మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న అన్ని కోర్టు కేసులను పూర్తిచేసే విధంగా ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా కంటెంట్, లోకాయుక్త, కోర్టు ఫైలింగ్ అంశాలపై సంబంధిత శాఖ అధికారులు దృష్టిని సారించి వాటిని సత్వరమే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి నెల మొదటి సోమవారం నాడు కోర్టు కేసుల విషయాలను పరిశీలించడంజరుగుతుందన్నారు. మున్సిపల్ , సహకార, ఎస్సీ కార్పొరేషన్ , ఆర్డబ్ల్యూఎస్ గనుల శాఖ ఎక్సైజ్ ఆర్డబ్ల్యూఎస్ ఇరిగేషన్ తదితర శాఖలు కోర్టు కేసుల కు సంబంధించిన కోర్టు పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని డిఆర్ఓ సూచించారు. ఈకార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రథంసెంటర్ శివాలయంలో ఎమ్మెల్యే వేగుళ్ళ ప్రత్యేక పూజలు



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 03:** కార్తీకమాసం పర్వదినాన్ని పురస్కరించుకుని మండపేట పట్టణంలో రథంసెంటర్ నందు ఉన్న శ్రీ జనార్ధన, శ్రీ అగస్త్యేశ్వర స్వామి వార్ల దేవస్థానం నందు సోమవారం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత స్వామివార్కి అభిషేకం నిర్వహించారు. అనంతరం పండితులు పూజలు నిర్వహించి, స్వామివారి తీర్ధప్రసాదాలను వేగుళ్ళ కు అందజేశారు.

## వైయస్సార్సీపికోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిర్లజగ్గిరెడ్డి



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 03:** వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు చిర్లజగ్గిరెడ్డి సూచన మేరకు ఆలమూరు మండలం కలవచర్ల గ్రామం గ్రామంలో రక్షబండ కార్యక్రమం కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్, తోరాటి రాంబాబు మరియు ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు మాజీ చైర్మన్ యనమదల నాగేశ్వరరావు నియోజవర్గ బూత్ కన్వీనర్ నామాల శ్రీనివాస్, సల్ల సుబ్బయ్య గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబు వైయస్సార్ రాష్ట్ర ఇంటలెక్చువల్ ఫారం కార్యదర్శి కొడమంచిలి హరీష్, గ్రామ ఇన్చార్జ్ పడమటి రాంబాబు, వనం జార్జి బాబు గుత్తుల జయరాజ్, కుడుపూడి లోవరాజు పార్టీ ప్రెసిడెంట్, తోరాటి గోవింద్, సామకూరి శ్రీను, రేవాడ సత్తిబాబు, నవతా ప్రసాద్, పెందుర్తి నాగ భూషణం, గుంటూరు గోవింద్, బుంగ సత్యం, ద్వారంపూడి దొరబాబు మోతుకూరు మాజీ సొసైటీ చైర్మన్ నల్లి రాజు గ్రామ కమిటీ అధ్యక్షులు తోట కొండయ్య, తోరాటి గోవిందు, లావా సత్యనారాయణ జయ రాజు నాయుడు ప్రసాద్ కాలి శ్రీనూ, తాడి శ్రీనివాసరెడ్డి భీమ శంకరం ఉండమట్ల శ్రీను కాల విజయ్ కుమార్, నల్ల అనిల్ కుమార్, చాపల రవికుమార్, గుబ్బల దుర్గాప్రసాద్ మరియు నాయకులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కనకదాస్‌లిజయంతి వేడుకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయండి..

**- ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు**

**- కనకదాసు సర్కిల్లో అధికారులతో కలసి ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే**





**అంకుశం న్యూస్ కళ్యాణదుర్గం నవంబర్ 3:** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కళ్యాణదుర్గం పట్టణానికిఈ నెల 08 రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న భక్త కనకదాసు జయంతి వేడుకలకు రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ వస్తున్నందున కనకదాస సర్కిల్లో ఏర్పాట్లను ఆర్డీఓ వసంత బాబు, డీఎస్పీ రవి బాబు, మున్సిపల్ కమీషనర్ వంశీ కృష్ణ భార్గవ్ లతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు టీడీపీ నాయకులు, కురుబ సంఘం నాయకులు పరుశీలించారు..సర్కిల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాహన రాకపోకలు, విద్యుత్ సౌకర్యం, విగ్రహం వద్ద పూలమాలలు వేసేందుకు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లు పూర్తి చేయాలని దిశా నిర్దేశం చేశారు..

## తుపానుతో తీవ్రంగా రైతులు నష్టపోయయిన రైతులను ఆదుకోండి-మాజీ ఎమ్మెల్యే సత్తి

**రియల్ టైమ్ గవర్నన్స్ కాదు జగన్ లా రియాలిటిక్ గవర్నన్స్ కావాలి**





**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 03:** మొంథా తుపాను రైతులను తీవ్రంగా నష్టపరిచింది. వారిని ఎంత ఆదుకున్నా తక్కువే.జగన్ లా రియాలిటిక్ గా పనిచేస్తూ రైతులను ఆదుకోవాలని అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. పెదపూడి మండలం కాంద్రేగుల గ్రామంలో 'మొంథా' తుఫాను ప్రభావంతో పంట పొలాలునేలమట్టమయ్యాయి.

ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి కాంద్రేగుల గ్రామాన్ని సందర్శించి నష్టపరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రభుత్వం వెంటనే పంటనష్టానికి పరిహారం ప్రకటించి రైతులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ నాయకులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తుపానుతో తీవ్రంగా రైతులు నష్టపోయయిన రైతులను ఆదుకోండి-మాజీ ఎమ్మెల్యే సత్తి

**- రియల్ టైమ్ గవర్నన్స్ కాదు జగన్ లా రియాలిటిక్ గవర్నన్స్ కావాలి**



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 03:** మొంథా తుపాను రైతులను తీవ్రంగా నష్టపరిచింది. వారిని ఎంత ఆదుకున్నా తక్కువే.జగన్ లా రియాలిటిక్ గా పనిచేస్తూ రైతులను ఆదుకోవాలని అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. పెదపూడి మండలం కాంద్రేగుల గ్రామంలో 'మొంథా' తుఫాను ప్రభావంతో పంట పొలాలునేలమట్టమయ్యాయి. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి కాంద్రేగుల గ్రామాన్ని సందర్శించి నష్టపరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రభుత్వం వెంటనే పంటనష్టానికి పరిహారం ప్రకటించి రైతులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ నాయకులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ ప్రగతి కోసం అందరూ కృషి చేయాలి

**జిల్లా బీజేపీ అధ్యక్షులు జి. ఎమ్. శేఖర్**



**అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 3:** భారతీయ జనతా పార్టీ దేశంలో ఒక ప్రముఖ స్థానం పొందినది అని మన ప్రధాని నరేంద్ర మోడీ జీ సారద్యం లో బీజేపీ పార్టీ కేంద్రం లో సుస్థిర ప్రభుత్వం అందిస్తోందని జిల్లా బీజేపీ అధ్యక్షులు జీ. ఎమ్. శేఖర్ పేర్కొన్నారు. ఆయన సోమవారం ధర్మవరం శ్రీ రాఘవేంద్ర కల్యాణ మండపం లో జరిగిన బీజేపీ మండల ప్రవాస్ యోజన కార్యక్రమం కింద ధర్మవరం నియోజకవర్గం లో 109 పోలింగ్ బూత్ ల కు సంబంధించి పార్టీ శ్రేణులకు అవగాహన కల్పించారు. బీజేపీ క్షేత్ర స్థాయి, మండల స్థాయి, లలో పార్టీ కార్యకర్తలు ఉత్సాహం తో పని చేయాలన్నారు. ఆదివారం ప్రసారం అయ్యే ప్రధాని మన్ కీ బాత్ కార్యక్రమం పట్ల ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. కేంద్ర ప్రభుత్వం పథకాలు గురించి ప్రజల్లో బీజేపీ నేత లు, కార్యకర్తలు వివరించి బీజేపీ పార్టీ పట్ల మరింత ఉత్సాహం తో పని చేయాలన్నారు. విదేశీ వస్తువులు వద్దు స్వదేశీ వస్తువులు ముద్దు అని అందరికీ తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు డోలా రాజారెడ్డి, పట్టణ అధ్యక్షులు జింకా చంద్రశేఖర్, రాష్ట్ర చేనేత నాయకులు గిర్రాజు నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 03:** అనపర్తి తహసీల్దార్ కార్యాలయంలో నవంబర్ 26 "రాజ్యాంగ దినోత్సవం" పురస్కరించుకుని అనపర్తి నియోజకవర్గం స్థాయిలో జరిగిన క్విజ్ పోటీలలో విజేతగా నిలిచి అమరావతి లో జరగబోయే నవంబర్ 26 "రాజ్యాంగ దినోత్సవం" కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం తరుపున పాల్గొనబోయే అనపర్తి ఓల్డ్ టౌన్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని టి. సిరిదేవి ని సత్కరించి, అభినందించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మండల విద్యా శాఖ అధికారి నల్లమిల్లి సత్తిరెడ్డి,అనపర్తి ఓల్డ్ టౌన్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.